మరియు నమా'జుకు ముందు జ'బ'హ్ చేయని వారు నమా'జు తర్వాత బిస్మిల్లాహ్ అని జి'బ'హ్ చేయాలి అని ప్రవచించారు. (బు'ఖారీ, ముస్లిమ్)

١٤٧٣ - [ ٢١ ] ( صحيح ) (٤٦٣/١)

وَعَنْ نَافِعٍ أَنَّ ابْنَ عُمَرَ قَالَ: الْأَضْحَى يَوْمَانِ بَعْدَ يَوْمِ الْأَضْحَى. رَوَاهُ مَالِكٌ .

1473. (21) [1/463-దృఢం]

నా'ఫె (ర) కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) ఇలా అన్నారు, "10వ తేదీ తరువాత మరో రెండు రోజులు ఖుర్బానీ చేయవచ్చును. అంటే 12వ తేదీ వరకు ఖుర్బానీ చేయ వచ్చును." (మాలిక్)

١٤٧٤ - [ ٢٢ ] ( ضعيف ) (٤٦٣/١)

وَقَالَ: وَبَلَغَنِيْ عَنْ عَلِيِّ بْنِ أَبِيْ طَالِبٍ مِثْلَهُ.

1474. (22) [1/463-బలహీనం]

'అలీ (ర) కూడా ఈవిధంగానే ఉల్లేఖించారు.[417] (మాలిక్)

١٤٧٥ - [ ٢٣ ] ( حسن ) (٤٦٣/١)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: أَقَامَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِالْمَدِيْنَةِ عَشَرَ سِنِيْنَ يُضَحِّيْ. رَوَاهُ التِّرْمِذِيُّ .

1475. (23) [1/463-ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) మదీనహ్ లో 10 సంవత్సరాలు ఉన్నారు, ప్రతి సంవత్సరం ఖుర్బానీ చేసారు. (తిర్మిజి')

١٤٧٦ - [ ٢٤ ] ( ضعيف ) (٤٦٣/١)

وَعَنْ زَيْدِ بْنِ أَرْقَمَ قَالَ: قَالَ أَصْحَابُ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم: يَا رَسُوْلَ اللهِ مَا هَذِهِ الْأَضَاحِيُّ؟ قَالَ: "سُنَّةُ أَبِيْكُمْ إِبْرَاهِيْمَ عَلَيْهِ السَّلام". قَالُوْا: فَمَا لَنَا فِيْهَا يَا رَسُوْلَ اللهِ؟ قَالَ: "بِكُلِّ شَعْرَةٍ حَسَنَةٌ". قَالُوْا: فَالصُّوْفُ يَا رَسُوْلَ اللهِ؟ قَالَ: "بِكُلِّ شَعْرَةٍ مِّنَ الصُّوْفِ حَسَنَةٌ". رَوَاهُ أَحْمَدُ وَابْنُ مَاجَهْ.

1476. (24) [1/463-బలహీనం]

'జైద్ బిన్ అర్ఖమ్ (ర) కథనం: ప్రవక్త (స)ను అనుచరులు 'ఈ ఖుర్బానీలు ఏమిటి?' అని అడిగారు. దానికి ప్రవక్త (స), 'ఇది మీతండ్రి ఇబ్రాహీమ్(అ) సాంప్రదాయం,' అని అన్నారు. మళ్ళీ అనుచరులు, 'ఓప్రవక్తా! ఈఖుర్బానీ వల్ల మాకు ఏం పుణ్యం లభిస్తుంది?' అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త (స), 'దాని ప్రతి వెంట్రుకకు బదులు పుణ్యం లభిస్తుంది,' అని అన్నారు. అనుచరులు మళ్ళీ, 'ఉన్నిలో కూడానా?' అని అడిగారు. దానికి ప్రవక్త (స), 'ప్రతి ఉన్నికి బదులు పుణ్యం లభిస్తుంది,' అని అన్నారు. (అ'హ్మద్, ఇబ్నె మాజహ్)

=====

## ٤٩- بَابُ فِيْ الْعَتِيْرَةِ

## 49. ఫర'అ, 'అతీరహ్

ఫర'అ అంటే మొట్ట మొదట జన్మించే బిడ్డ. అవిశ్వాసులు దీన్నితమ విగ్రహాల పేర జు'బ'హ్ చేసేవారు. 'అతీరహ్ అంటే రజబ్ నెలలోజు'బ'హ్ చేయబడే మేక. నిహాయహ్‌లోఇలా ఉంది, 'అరబ్బుల్లో ఒక వ్యక్తి నా మేకలు ఇన్ని అధికం అయితే నేను 10 మేకల్లో ఇన్ని రజబ్ నెలలో జ'బ'హ్ చేస్తానని మొక్కుకుంటాడు. దీన్ని 'అతాయర్ అనేవారు. ఇస్లామ్ ప్రారంభంలో కూడా ప్రవక్త (స) రజబ్ నెలలో ఖుర్బానీ చేసేవారు. ఆ తర్వాత నిషేధించారు. ఖ'త్తాబీ, అన్నారు, ఈ 'హదీసు' లో 'అతీరహ్ అంటే రజబ్ నెలలో జ'బ'హ్ చేయబడే మేక. అయితే అజ్ఞానకాలంలో విగ్రహాల పేర జ'బ'హ్ చేసి, దాని రక్తాన్ని విగ్రహాలపై వేసే అతీరహ్‌కు ఇస్లామ్‌లో ఎంత మాత్రం అనుమతి లేదు.

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

١٤٧٧ - [ ١ ] ( متفق عليه ) (٤٦٥/١)

عَنْ أَبِيْ هُرَيْرَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "لَا فَرَعَ وَلَا عَتِيْرَةَ". قَالَ: وَالْفَرَعُ: أَوَّلُ نِتَاجٍ كَانَ يُنْتَجُ لَهُمْ كَانُوْا يَذْبَحُوْنَهُ لِطَوَاغِيْتِهِمْ. وَالْعَتِيْرَةُ: فِيْ رَجَبَ .

1477. (1) [1/465-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఫర'అ మరియు 'అతీరహ్ ఎంతమాత్రం ధర్మ

417) వివరణ-1473 &1474: ఈ విషయంలో 5 అభిప్రాయాలు ఉన్నాయి.అయితే 13వ తేదీ వరకు ఖుర్బానీ చేయవచ్చు అన్నదే ప్రామాణిక అభిప్రాయం. దీనికి సంబం ధించిన ఆధారాలు రెండవ భాగం 364వ పేజీలో ఉన్నాయి.

సమ్మతం కావు. ఫర'అ అంటే మొట్ట మొదట జన్మించే బిడ్డ. అవిశ్వాసులు దాన్ని విగ్రహాల పేర జ'బ'హ్ చేసేవారు. 'అతీరహ్ అంటే రజబ్ నెలలో జ'బ'హ్ చేయబడే జంతువు. (బు'ఖారీ, ముస్లిమ్)

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

١٤٧٨ - [ ٢ ] ( ضعيف ) (٤٦٥/١)

عَنْ مِخْنَفِ بْنِ سُلَيْمٍ قَالَ: كُنَّا وُقُوْفًا مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم بِعَرَفَةَ فَسَمِعْتُهُ يَقُوْلُ: "يَا أَيُّهَا النَّاسُ إِنَّ عَلَى كُلِّ أَهْلِ بَيْتٍ فِيْ كُلِّ عَامٍ أُضْحِيَةٌ وَّعَتِيْرَةً هَلْ تَدْرُوْنَ مَا الْعَتِيْرَةُ؟ هِيَ الَّتِيْ تُسَمُّوْنَهَا الرَّجَبِيَّةُ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ. وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ ضَعِيْفُ الْإِسْنَادِ وَقَالَ أَبُوْ دَاوُدَ: وَالْعَتِيْرَةُ مَنْسُوْخَةٌ .

1478. (2) [1/465-బలహీనం]

మి'ఖ్నఫ్ బిన్ సులైమ్ (ర) కథనం: 'అరఫాత్ మైదానంలో ప్రవక్త (స) వెంట మేము ఉన్నాము. అప్పుడు ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "ప్రజలారా! ప్రతి ఇంటి యజమానిపై ప్రతి సంవత్సరం ఖుర్బానీ ఉంది మరియు 'అతీరహ్ ఉంది, అతీరహ్ అంటే ఏమిటో మీకు తెలుసా? మీరు రజబ్‌లో చేసేదే అతీరహ్." (తిర్మిజి'/ఆధారాలు బలహీనం, అబూ దావూద్/'అతీరహ్ రద్దయిందని అన్నారు, నసాయి', ఇబ్నె మాజహ్)

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

١٤٧٩ - [ ٣ ] ( ضعيف ) (٤٦٦/١)

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أُمِرْتُ بِيَوْمِ الْأَضْحَى عِيْدًا جَعَلَهُ اللهُ لِهَذِهِ الْأُمَّةِ". قَالَ لَهُ رَجُلٌ: يَا رَسُوْلَ اللهِ أَرَأَيْتَ إِنْ لَّمْ أَجِدْ إِلَّا مَنِيْحَةً أُنْثَى أَفَأُضَحِّيْ بِهَا؟ قَالَ: "لَا وَلَكِنْ خُذْ مِنْ شَعْرِكَ وَأَظْفَارِكَ وَتَقُصُّ مِنْ شَارِبِكَ وَتَحْلِقُ عَانَتَكَ فَذَلِكَ تَمَامُ أُضْحِيَّتِكَ عِنْدَ اللهِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ .

1479. (3) [1/466-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్ర్ (ర) కథనం: ప్రవక్త (స) "ఖుర్బానీ రోజును పండుగ రోజుగా నిర్ణయించమని' నన్ను ఆదేశించబడింది. ఇంకా 'అల్లాహ్(త) ఈ దినాన్ని ము'హమ్మద్ అనుచర సమాజం కోసం పండుగ దినంగా నిర్ధారించాడు,' అని అన్నారు. ఒక వ్యక్తి లేచి, 'ఓ ప్రవక్తా! నాకు ఆడ మనీ'హా తప్ప మరేదీ లభించక పోతే, నేను దాన్ని జబహ్ చేయ వచ్చునా?' అని విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స) 'కాదు, కాని నువ్వు వెంట్రుకలను, గోళ్ళను, మీసాలను, నాభి క్రింద వెంట్రుకలను కత్తిరించుకో. అల్లాహ్ వద్ద నీఖుర్బానీ అయిపోతుంది' అని అన్నారు.[418] (అబూ దావూద్, నసాయి')

=====

## ٥٠ - بَابُ صَلَاةِ الْخُسُوْفِ

## 50. చంద్ర గ్రహణ ('ఖుసూఫ్) నమా'జు

'ఖుసూఫ్ అంటే చంద్ర గ్రహణం. కుసూఫ్ అంటే సూర్య గ్రహణం. ఈ రెండు పదాలను గ్రహణం గురించి ఉపయోగించటం జరుగుతుంది. ఒక్కోసారి భూమికి సూర్యునికి మధ్య చంద్రుడు అడ్డురాగా సూర్యగ్రహణం ఏర్పడుతుంది. ఒక్కోసారి భూమి మధ్య వచ్చి చంద్రునిపై సూర్యుని కాంతి పడకపోవటం వల్ల చంద్రగ్రహణం ఏర్పడుతుంది.

ఇటువంటి సమయాల్లో పశ్చాత్తాపం చెందాలి. క్షమాపణ వేడుకోవాలి. దైవాన్ని వేడుకోవాలి. మొరపెట్టుకోవాలి. దాన ధర్మాలు చేయాలి. రెండు రకాతులు నమా'జు చదవాలి. దీన్ని కుసూఫ్ నమా'జు అంటారు. ఇందులో ఒక్కోసారి త్వరగా ముగుస్తుంది. ఒక్కోసారి ఆలస్యం అవుతుంది. అందువల్లే రెండు రకాతుల్లోనూ రెండేసి, మూడేసి రుకూ'లు చేయడం జరుగుతుంది. త్వరగా ముగుస్తుందనుకుంటే రెండేసి, ఆలస్యంగా ముగుస్తుందనుకుంటే మూడేసి రుకూ'లు చేయాలి. ప్రవక్త (స) కాలంలో గ్రహణం పడితే ప్రవక్త (స) ఈ విధంగానే చదివించేవారు. (బు'ఖారీ)

పద్ధతి: రెండురకా'తులు చదవాలి. తక్‌బీరె త'హ్రీమ తరువాత మస్నూన్ దు'ఆలు చదివి, సూరహ్

---

418) వివరణ-1479: మనీ'హా అంటే బహుమతి, కానుక. అరబ్బులు పేదలకు, అగత్యపరులకు తమ ఒంటెలను, మేకలను పాలు త్రాగటానికి ఇంకా ఉన్నివెంట్రుకల ద్వారా లాభం పొందాలని ఇచ్చేవారు. దానిని కొన్ని రోజుల తర్వాత తిరిగి ఇచ్చివేయవలసి ఉంటుంది. ఇవ్వబడిన వ్యక్తి యజమాని కాలేడు. ఇటువంటి జంతువు ఖుర్బానీ ఇవ్వరాదు.